BHARATH SAMACHAR DIGITAL

1, డిసెంబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

సర్పంచ్ పదవికి వేలంపాట.. 73లక్షలకు ఏకగ్రీవం



భారత్ సమాచార్, నల్గొండ జిల్లా: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చాలా గ్రామాలు తమకు నచ్చిన అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తున్నారు. చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా 11 మంది నామినేషన్ వేశారు. ఆ తర్వాత గ్రామంలోని కనకదుర్గ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవం చేయాలని నిర్ణయించి సర్పంచ్ పదవిని వేలంపాట వేశారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వారే సర్పంచుగా ఉండాలని రూ.73 లక్షలకు వేలంపాట వేయగా మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి వేలంపాట దక్కించుకున్నారు. దీనికి అంగీకరిస్తూ తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకుంటామని మిగతా అభ్యర్థులు ఒప్పంద పత్రంపై సంతకం చేశారు. దీంతో బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయింది. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

© 2025 Bharath Samachar